280) లలిత/హిందోళ

ప॥ సోబాన బాడేము మేము సుదతులము । యీబుద్ధులు మీకు చెల్లు నిద్దరికి నయ్యా ॥

చ॥ చూపులనే వుంకువలు సుదతికి బెట్టితివి । పూపనవ్వులు మించే కప్పురవిడేలు ।
యేపుమీరి నవ్వులనే యెదురుతెర వేసితి- । వీ పొద్దే పెండ్లాయను మీకిద్దరికి నయ్యా ॥

చ॥ తరితీపుమాటలనే తలబాలు వోసితి । గరిమ సరసములే కంకణాలు ।
గొరబైనపలపుల కొంగులు ముళ్ళువేసితి- । విరవాయ వేడుకలు ఇద్దరికి నయ్యా ॥

చ॥ పొంచిన కెమ్మోవినే బువ్వపు విందు వెట్టితి । మంచముపై కాగిలే మంచిచవికె ।
అంచల శ్రీవేంకటేశ అలమేలుమంగ నీవు । యెంచి కూడితిరి దగు నిద్దరికినయ్యా ॥